**ఖా చేత ఓనమాలు దిద్దించిన మహానుభావుడు చండామార్కుడి అవతారం. ఆయన పేరేమిటో వాకు అవాడు తెలియదు. అందుచేత ఈవాడు జ్ఞాపకం ఉండడమనేది సాధ్యం కాదు. చండామార్కుడుగానే ఆయన వా స్మృతిలో నిలిచిపోయాడు.**

మా చండామార్కుడుగారికి కొన్ని హాబీలు ఉండేవి. వాటిలో ముఖ్యమైనవి-ఎంత చిన్న పొరపాటు దొర్లినా, తప్పుచేసినా నా తల గోడకేసి కొట్టటం! కండ ఊడివచ్చేలా తొడపాశం పెట్టటం.

# రక్షించావు

## కామరాజు

—ఏడ్చినా, ఏడ్చినట్లు ఏమాత్రం అనుమానం కలిగినా తలమీద మళ్ళీ ఈ జన్మలో మొలవడానికి వీలులేని విధంగా జుట్టు పట్టి కొవి నోటికి తాళం వేయించడం.

ఒకసారి మా నాన్నగారు, అమ్మా, నేను మా తాతగారి ఊరికి పోయివచ్చాము. సాయంకాలానికి. ఎలా వాసన పసిగట్టాదో ఏమో తెల్లవారే సరికి చండామార్కుడుగారు ప్రత్యక్షమయ్యారు.

నన్ను నిద్రలేపారు.

ట్యూషన్ ప్రారంభించారు.

నా వయసా? అయిదు నిండలేదు.

ప్రమాణపు బడలిక హెచ్చుగా వుంది. నిద్రలేమి తోడయింది.

గుంటూరు చేంతాడంత కూడిక ఇచ్చారు చండామార్కుడుగారు.


తప్పు తప్పులేదు నావల్ల. శిక్ష కూడా తప్ప లేదు.

మరుక్షణం సగంలో సగం కూడా కాలేదు— నా తల గట్టిగా గోడకు కొట్టుకొంది.

ఆ తరువాత ఏమి జరిగిందో నాకు తెలియదు.

మూడు రోజులు జ్వరం కాసింది. వారం రోజులకు కాని పథ్యం పెట్టలేదు.

మరి ఏమయిందో ఒక నెలరోజుల పాటు చండామార్కుడుగారి దర్శన భాగ్యం లభించలేదు. దేవుని కరుణ అనుకొన్నాను.




సత్యనారాయణస్వామి ఆలయానికి పోయి ప్రదక్షిణ నమస్కారాలు భక్తితో సమర్పించి వచ్చాను.

భక్తి లోపించిందో, నాకు తెలియకుండా కుంభకోణం ఏమైనా జరిగిందో— మళ్ళీ చండామార్కుడుగారు యథావిధిగా ట్యూషన్ ప్రారంభించారు. నా బాధలూ ప్రారంభమయ్యాయి.

ఫస్టు ఫారమ్ చదువుతున్నాను. మా అమ్మమ్మ, తాతయ్య వచ్చారు. నేను పుట్టిన తరవాత ఇద్దరూ కలిసి అల్లుడుగారి ఇంటికి రావడం అదే మొదటిసారి. అల్లుడిగారి ఇంట ఘనమైన స్వాగతం లభించింది ఉభయులకు.

నా తపస్సు ఫలించింది; అదృష్టం పండింది. అందుచేత అమ్మమ్మ వచ్చింది.

అమ్మ, నేను, లేకపోతే నాన్నగారు, అమ్మ, నేను ఎప్పుడు వెళ్ళినా వెళ్ళగానే అమ్మమ్మ నాకు తల అంటి పోసేది.

మా అమ్మ పెంపకం మీద అమ్మమ్మకు అంత నమ్మకం లేదు. ఆ మాటకు కూతుళ్ళ పెంపకం మీద ఏ తల్లికీ నమ్మకం ఉండదు.

చాలా కాలానికి వచ్చిందేమో వచ్చిన మరునాడే అమ్మమ్మ నాకు తలంటు పోస్తూంది. నాన్నగారు భోజనం చేస్తున్నారు.

నేనా రోజుల్లో గోచిపాతరాయుణ్ణి. నన్ను నఖశిఖ పర్యంతం పరీక్షించింది అమ్మమ్మ.

"ఏమిట్రా ఈ వాతలన్నీ ?" అని అడిగింది.

"వాతలు కావు అమ్మమ్మా! మాష్టారి తొడపాశాల మచ్చలు" అన్నాను.

ఎర్రగా వుండేవాణ్ణేమో అవి భయంకరంగా కనుపిస్తున్నాయి. (స్కూల్‌లో నాకు ఎర్రతేలనే ముద్దుపేరు కూడా వుండేది.)

అందులోనూ మొదటి మనమణ్ణి కనక మా అమ్మమ్మకి అవి మచ్చలుగాకాక వాతలుగా కనుపిస్తున్నాయి. మనవడికి కాక తనకే పెట్టిన భయంకరమైన వాతలుగా కనుపిస్తున్నాయి.

శాంతురాలు కాదు స్వభావతః. కంటికి ఎదురుగా కనుపిస్తున్నది మతి పోగొట్టుతున్నది. తిన్నగా మా నాన్నగారి దగ్గరికి వెళ్ళింది

"ఏం, నాయనా, ఒక్కగానొక్క నలుసుని కాపాడుకోనక్కరలేదా? ఆ రాక్షసి



ముండాకొడుకు చేతుల్లో పెట్టి చంపుకుంటారా?

"చదువు మాట దేవుడెరుగు — ముందు వాణ్ణి బ్రతికించుకోవాలి. నా మనవడికేం? వాడంతటి తెలివితేటలు ఉన్నవాడు మన వంశాల్లో ఎక్కడా లేడు. నా మాట వింటున్నావా బాబూ? ఆ మాస్టారు మళ్ళీ వస్తే పిల్లవాడు దక్కడు. నేను బ్రతకను" అని ఒక ఘాటయిన వార్నింగు పారేసి తిరిగి పెరటిలోకి వచ్చింది.

ఆవిడ జీవితంలో మా నాన్నగారితో మాట్లాడడం అదే మొదటిసారి, అదే ఆఖరిసారి కూడా.

మా నాన్నగారు కూడా అలాంటి మాటలు విని మౌనంగా వుండడం అదే మొదటిసారి.

ఏమైతేనేం ?

చండామార్కుడి బాధ నాకు శాశ్వతంగా వదిలిపోయింది.

కాని—

చండామార్కుడుగారు చెప్పినదే నాకు దిక్కు అయింది. అదే నాకు ఆస్తి. బ్రతకడానికి పెట్టుబడి.

చండామార్కుడికి దూరమైన తరవాత నేను ముఖ్యంగా ఇంగ్లీషు గ్రామరు చదవవలసిన అవసరంలేకుండాపోయింది. ఆ తరవాత నాకు ఇంగ్లీషు చెప్పినవారు లేరు. నేను కొత్తగా నేర్చుకొన్నదీలేదు. చండామార్కుడుగారు వేసిన పునాది ఎంత గట్టిదో ఎలా చెప్పను? ఎలా చెప్పగలను?

రెండు దశాబ్దాల తరవాత- మద్రాసులో ఒక పత్రిక ఎడిటర్‌గా ఉన్నాను. అట్టమీద పేరులేని ఎడిటర్‌ని.

ఆఫీసు పనిమీద మా ఊరు- కాకినాడ వెళ్ళాను. చిన్ననాటి మధుర స్మృతులు మనసును ఆనందంలోకి ముంచెత్తుతూ ఉండగా కోరి ఊరంతా కాలినడకను తిరిగాను.

పి.ఆర్. కాలేజీ గేటు ముందు నడుస్తున్నాను. ఎవరిదో చెయ్యి భుజం మీద పడింది.

పక్కకి తిరిగి చూశాను. చండామార్కుడుగారు- సైకిలు మీద. చేతులు భక్తితో జోడించి. "నమస్కారం మాస్టారూ" అన్నాను. ఆయన సైకిలు దిగాడు.

"ఎక్కడఉంటున్నావు? ఏంచేస్తున్నావు? బాగున్నావా?"వరసగా తరుముకు వచ్చాయి ప్రశ్నలు.

"మద్రాసులో. ఒక పేపర్ ఎడిటర్‌ని. బాగున్నాను. జీతం కూడా అధికమే"అన్ని ప్రశ్నలకూ సమాధానం చెబుతూ. "మాస్టారూ! ఇది మీరు పెట్టిన భిక్ష.






# దేహమును ప్రేమించుమన్నా!



ప్రపంచంలో మనుషులు రెండు రకాలు—ప్రేమించేవాళ్ళూ. ప్రేమను ద్వేషించే వాళ్ళు. ప్రేమను ద్వేషించేవాళ్ళు పాపం-ప్రేమ నవలలూ, ప్రేమ సినీమాలూ చదివి, చూసి అలా అయిపోయుండచ్చు. అంచేత ఎవర్నీ ఎవరూ ఏం అనకూడదు.

కానీ ఫ్రాయిడ్ మాత్రం ప్రేమించే వాళ్ళు కూడా రెండు రకాలన్నాడు. వాళ్ళు తమను తాము ప్రేమించుకునేవాళ్ళూ. పరాయివాళ్ళను ప్రేమించేవాళ్ళూనట.

తమను తాము ప్రేమించుకునే వాళ్ళను ఆత్మరతీ వికారులంటారు (ఎవరు ఏమను కుంటె ఎవరికేటి సిగ్గు). వీళ్ళు ప్రస్తుతం తనలాంటి రూపురేఖా విలాసములున్న వాళ్ళనీ. అలాగే భూత. భవిష్యత్‌కాలము లందు తాను ఉన్న. ఉండబోతున్న విధంగా ఉన్న వారినీ ప్రేమిస్తారు.

ఇక పరాయి వాళ్ళను ప్రేమించే వారు—ఆడవారయితే తనకు తోడునీడగా ఉండే మగాడిని. మగవారయితే తన మనసు దోచుకున్న అమ్మాయినీ ప్రేమిస్తారట. ఫ్రాయిడ్ చెప్పలేదుకానీ గురజాడ వారి మాట ప్రకారం దేశాన్ని. రాష్ట్రాన్నీ. పార్టీలనీ ప్రేమించే వారుకూడా ఈ వరసలోకే వస్తారు కాబోలు.

తాను ప్రేమించే వ్యక్తిని కూడా తనలోనే ఊహించుకుని తననుతాను ప్రేమించుకున్న వారిలో ప్రపంచ ప్రసిద్ధ రచయిత టాల్‌స్టాయ్‌కూడా ఉన్నాడు. మెర్జికోవ్‌స్కీ అనే రష్యన్ రచయిత టాల్‌స్టాయ్‌గురించి చాలా విశేషాలు రాశాడు.

టాల్‌స్టాయ్ మూడేళ్ళ వయసులోనే సౌందర్యారాధన ప్రారంభించి—దిసిమొలతో తన రూపాన్ని చూసుకుని తానే మురిసిపోయేవాట్ట. పదహారేళ్ళ వయసొచ్చాక కూడా అదే విధంగా టాల్‌స్టాయ్ అద్దం ముందు నిలబడి ఆనందిస్తుండేవాట్ట. మళ్ళీ ముసలి తనంలో తన రూపాన్ని చూసి తానే చీదరించుకునే వాడు కూడానట. హావెలాక్ ఎల్లిస్ చెప్పినట్లు సునిశిత హృదయం ఉన్న సౌందర్యారాధకులకు విచారం సహజమైంది కాబోలు!

...ఈ రకం మనో వికారాన్ని "నార్సిసిజం" అంటారు. మళ్ళీ దీనికో కథఉంది.

నార్సిసస్ అనే ఆయన థాసియన్ల ప్రేమదేవత. గ్రీకుల పురాణాల్లో ఈయన గురించి రాసిఉంది. ఒకసారి ఈ నార్సిసస్ ఒక సరస్సులోని నీటిలో తన నీడ చూసుకుని ఆ నీళ్ళలో కనిపించిన అబ్బాయి అందానికి ఆశ్చర్యపోయి—ఆ అబ్బాయిని ప్రేమించేశాట్ట. ఆ ప్రేమ ముదిరి చివరికి అక్కణ్ణించి కదలలేని స్థితి కొచ్చాడు నార్సిసస్. ఆ ప్రేమతోనే మరణించాడుకూడా!

అలాగే—

ఒక అమ్మాయిని ఓ కుర్రాడు ప్రేమిస్తాడు. ఆ అమ్మాయి "ఛీ.పో" అంటుంది. అప్పటి వరకూ ఆ అమ్మాయి చుట్టూ తిరిగిన కోరిక తిరిగొచ్చి ఆ కుర్రాణ్ణే (ఆత్మను) ఆశ్రయిస్తుంది. భగ్న ప్రేమికుడు తనను తాను ఆ అమ్మాయిగా భావించుకుని అలా ప్రవర్తిస్తాడు. క్రమంగా మానసికంగా స్త్రీత్వం వచ్చేస్తుంది.

అప్పుడు అద్దం ముందు చేరితే పురుషుణ్ణి చూసిన స్త్రీకి కలిగే భావాలు కలుగుతాయి. అంతే-అతగాడు తనను తాను ప్రేమించుకుంటాడు! ఇదీ నార్సిసిస్టుల కథ !!

—ఓ బాచిలర్ ఆఫ్ హార్ట్స్

జన్మాంతమూ మీకు కృతజ్ఞుడుగా ఉంటాను" అన్నాను.

పక్కనే సైకిల్ నడిపిస్తూ వస్తున్న చండామార్కుడు చటుక్కున ఆగాడు; నన్ను ఎగాదిగా చూశాడు. నా ముఖంలో విజాయితీ ప్రతిఫలించి ఉంటుంది. ఆయన ముఖం ఆనందంతో ఒక్క వెలుగువెలిగింది.

"సంతోషంరా.

నిన్ను చూడగానే నిజంగా భయపడిపోయానంటే నమ్ము. చెట్టంత పొడుగు ఎదిగావు. (ఇంతవరకూచెప్పలేదు. ఆయన పిట్టలాంటి మనిషి.అయిదడుగులు ఉండడు. సన్నగా ఊపిరిలేనట్లు వుంటాడు).

చిన్నప్పుడు నిన్ను చచ్చేలా కొట్టేవాణ్ణి.ఆ దెబ్బలన్నీ గుర్తుపెట్టుకొని ఎక్కడ కొడతావో అని భయపడిపోయాను. గుండె మీద బరువు దింపావు. రక్షించావు! పని వుందిరా" అంటూ వెళ్ళిపోయాడాయన. మహానుభావుడు. అయినా అమాయకుడు.

పునః పునః

మా పాపయ్యరాజు మాస్టారుకి ఒక చిత్రమైన అలవాటు ఉండేది.

ఏకోపాధ్యాయ పాఠశాల అది. ప్రధానోపాధ్యాయుడాయన! పిల్లలు ఏ ఒక్కడైన అల్లరిచేస్తేచాలు — క్లాసులో. అంటే స్కూలులో అందరినీ చింత బరికెతో బాదేవాడాయన.

ఆయన అంటే అందరికీ సింహస్వప్నం. ఒకసారిఅందరమూ కూడబలుక్కున్నాము. ధైర్యం చిక్కబట్టుకొన్నాము. కలిసికట్టుగా పోయి పాపయ్యరాజు మాస్టారి ఎదుట చేతులు కట్టుకొని నిలబడ్డాము.

నోళ్ళు మాత్రం పెగలడంలేదు. "ఊం! ఏమిటి సంగతి? చెప్పి ఏడవండి" అని గర్జించాడాయన.

"మరి. మరి మాస్టారూ!"

"ఒక్కరు తప్పు చేస్తే వాణ్నే కొట్టండి-తప్పు చేయనివాళ్ళు అందరినీ కొడతారెందుకు?" అని ధైర్యంగా అడిగాము.

ఆయనవిలాసంగా నవ్వాడు.మీసం దువ్వుకొన్నాడు.

"అదా సంగతి!

"ఒక్కొక్క వెధవా తప్పు చేస్తూఉంటే ఒకొక్కసారి వచ్చి కొట్టాలా? అదేనా నా పని? అందర్నీ ఒక్కసారి కొట్టేస్తే ఒక్క నిమిషంలో అయిపోదుట్రా నా పని?" అని పడిపడి నవ్వాడాయన. ●